క్లుప్తంగా

నేడు రేగలగడ్డలో గడప గడపకు మన ప్రభుత్వం

మద్రిపూడి: మండలంలోని రేగలగడ్డ గ్రామంలో మంగళవారం సాయంత్రం 3 గంటల నుంచి వైఎస్సార్ సీపీ కొండపి ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రాజశేఖర్ తెలిపారు. ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, వలంటీర్లు హాజరుకావాలని సోమవారం ఓ ప్రకటనలో సూచించారు.

నేడు డయల్ యువర్ డీఎం

ఒంగోలు: డయల్ యువర్ ఒంగోలు డిపో మేనేజర్ కార్యక్రమం ఈ నెల 20న నిర్వహించనున్నట్లు ఒంగోలు డిపో మేనేజర్ శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు జరిగే కార్యక్రమాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రయాణికులు తమ సలహాలు, సూచనలను 9959225695 నంబర్లకు తెలియజేయాలని కోరారు.

నేటి నుంచి గ్రామసభలు

గుడ్లూరు: మండలంలోని 23 పంచాయతీల్లో జరిగిన ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ బృందాలు ఈ నెల 20 నుంచి 27 వరకు గ్రామసభలు నిర్వహిస్తారని ఏపీఓ వినయ్ తెలిపారు. 20న మొగుళ్లూరు, రావూరు, కొత్తపేట, పూరేటిపల్లి, 21న చేవూరు, మోచర్ల, 22న స్వర్ణాజీపురం, దారకానిపాడు, 23న చెమిడిదిపాడు, వెంకంపేట, చినలాటరఫీ, 24న ఏలూరుపాడు, సాలిపేట, 25, గుళ్లపాలెం, నాయుడుపాలెం, బసిరెడ్డిపాలెం, 26న అడివిరాజుపాలెం, 27న దప్పళంపాడు, పరకొండపాడు, అమ్మవారిపాలెం, గుడ్లూరు, పాజర్ల, పోట్లూరు గ్రామాల్లో ఎస్సార్పీ మురాద్ ఆధ్వర్యంలో జరిగే గ్రామసభలకు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉపాధి హామీ సిబ్బంది హాజరుకావాలని ఏపీఓ కోరారు.

పీసీపల్లిలో ఓ మోస్తారు వర్షం




పీసీపల్లిలో కురుస్తున్న వర్షం

పీసీపల్లి: పీసీపల్లిలో సోమవారం ఓ మోస్తారు వర్షం కురిసింది. గత 3 నెలల నుంచి ఎండ వేడిమితో అల్లాడిపోయిన ప్రజలకు ఈ వర్షంతో ఉపశమనం కలిగింది. ముఖ్యంగా గత 10 రోజులుగా వేడిగాలులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. కనీసం ఉదయం 10 గంటలు దాటితే బయటకు వచ్చే పరిస్థితి ఉండేది కాదు. ఈ క్రమంలో సోమవారం మోస్తారు వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది.

ఆదర్శ పాఠశాల విద్యార్థికి సన్మానం

వలేటివారిపాలెం: మండలంలోని చుండి ఆదర్శ పాఠశాల విద్యార్థిని మాధురి ఇంటర్మీడియెట్‌లో 982 మార్కులతో జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కలెక్టర్ హరినారాయణ చేతులు మీదుగా రూ.50 వేల నగదు, ప్రశంసపత్రంతో పాటు మెడల్‌తో విద్యార్థిని సత్కరించారు. నియోజకవర్గ స్థాయిలో మొదటి బహుమతిగా రూ.15 వేలు మెడల్‌ను బహూకరించారు.

దుకాణాల బహిరంగ వేలం



వేలం నిర్వహిస్తున్న అధికారులు

టంగుటూరు: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వల్లూరమ్మ అలయానికి సంబంధించి కొత్త షాపింగ్ కాంప్లెక్సులోని 2 దుకాణాలకు సోమవారం టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించారు. ఈ బహిరంగ వేలం దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కాలే శ్రీనివాసరావు, ఈఓ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా రెండు దుకాణాలకు రూ.37,500 ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

పేకాట ఆడితే కఠిన చర్యలు

సింగరాయకొండ: కోడి పందేలు, పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవని సీఐ దాచేపల్లి రంగనాథ్ హెచ్చరించారు. ఇటీవల పేకాట ఆడుతూ పోలీసులకు పట్టుబడిన జూదరులకు స్థానిక సర్కిల్ కార్యాలయంలో సోమవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ.. కోడి పందేలు, పేకాట శిబిరాలు నిర్వహించినా, ఆడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్సై ఫిరోజ్‌ఫాతిమా, ఏఎస్సై మొహిద్దీన్ పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

మద్రిపూడి: జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఆ పార్టీ కిసాన్ విభాగం జిల్లా అధ్యక్షుడు దేవరపల్లి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో రోగులు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మద్రిపూడి, పొన్నలూరు మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వనిపెంట వెంకటేశ్వరరెడ్డి, పిల్లి భాస్కర్‌రెడ్డి, నాయకులు రమణయ్య, మాలకొండయ్య, పాలు, కోటయ్య, అనిల్ పాల్గొన్నారు.

జగనన్న పాలనలో ప్రతి ఇంట్లో సంక్షేమ లబ్ధి

● ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్



ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంట్లో సంక్షేమ లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. సీఎస్‌పురం మండలం అంబవరం సచివాలయ పరిధిలోని అంబవరం కొత్తపల్లిలో సోమవారం రాత్రి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతుందన్నారు. నవరత్నాల పథకాలతో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందచేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో పచ్చచొక్కాల వారికే సంక్షేమ పథకాలు అందేవని, కానీ నేడు ఆ పరిస్థితి లేదన్నారు. సచివాలయ వ్యవస్థతో నేరుగా అర్హత కల్గిన వారందరికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందచేస్తున్నట్లు చెప్పారు. కరోనా కష్టం కాలంలో సైతం ఇచ్చిన హామీలను అమలు చేసి రాష్ట్ర ప్రజలను ఆదుకున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మరోసారి జగనన్న సీఎం చేద్దామన్నారు. ఎమ్మెల్యే బుర్రా ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. గడప గడపకు వెళ్లి పథకాల లబ్ధి బుక్‌లెట్‌ను అందచేశారు. తొలుత మాజీ జెడ్పీటీసీ కమ్మనేతి సుబ్బమ్మ, భైరవకోన ట్రస్ట్ బోర్డు చైర్మన్ సిద్ధు రమణారెడ్డి, సిద్ధు వెంకటరెడ్డి, పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, జాజుల తిరుపాలు, దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఎస్‌కే గౌస్, భవనగిరి వెంకటయ్య, ఎం గురవయ్యలు ఎమ్మెల్యే బుర్రాకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మేకల శ్రీను, దుగ్గిరెడ్డి జయరెడ్డి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, హటేలయ్య, తిరుపాలు, చిరంజీవి, వెంగళరావు, అద్దంకి రమణయ్య, పెరుగు సుబ్బరామయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకే 'జగనన్న ఆణిముత్యాలు'



వెన్నూరులో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్న హెచ్‌ఎం



సింగరాయకొండ జెడ్పీ పాఠశాలలో బహుమతులు అందజేస్తున్న జెడ్పీ వైఎస్ చైర్‌పర్సన్ అరుణ



కాకర్ల హైస్కూల్లో ప్రసంస పత్రాలు, నగదు అందుకుంటున్న విద్యార్థులు

కొండపి: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఏర్పాటు చేయడం జరిగిందని హెచ్‌ఎం డి.బారతి పేర్కొన్నారు. మండలంలోని వెన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా మార్చి అదే స్థాయిలో విద్యాబోధన అందిస్తున్నట్లు తెలిపారు. నాడు-నేడు కింద పాఠశాలల్లో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించి విద్యా కానుక కిట్లు అందజేయడంతో హాజరు సంఖ్య పెరిగిందన్నారు. 10 వతరతి విద్యార్థులు చదువులో ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. 2020-23 విద్యా సంవత్సరంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియెట్ ప్రవేశానికి ముగ్గురు విద్యార్థులు అర్హత సాధించారని తెలిపారు. కార్యక్రమంలో పునాటి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్రిపూడి: మండలంలోని గార్లపేట, కాకర్ల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. 2022-23 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు ప్రసంస పత్రాలు, మెడల్స్, నగదు అందజేశారు. ఎంపీటీసీ అల్లాడిపల్లి కొండారెడ్డి, సర్పంచ్ మేళం శివన్నారాయణ, హెచ్‌ఎం ఆంజనేయులు, పీఎంసీ చైర్మన్లు ఎస్‌కే హిమామ్‌బాషా, ఆదిశేషు, వెంగల్‌రెడ్డి, బి.కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు బీడీ కిషోర్ కుమార్, శ్రీరాం మురళి, స్వర్ణ, రమేష్ పాల్గొన్నారు.

సింగరాయకొండ: జగనన్న ఆణిముత్యాలు అవార్డుల ప్రదానంతో విద్యార్థుల మధ్య పోటీతత్వం పెరిగి అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి అవకాశం కలుగుతుందని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ యన్నాబత్తిన అరుణ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, పాకల, ఊళ్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సోమవారం జగనన్న ఆణిముత్యాలు అవార్డులు ప్రదానం చేశారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. జగనన్న ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విశేష కృషి చేస్తోందని, విద్యా బోధనలో డిజిటల్ పద్ధతిని ప్రవేశపెట్టిందని కొనియాడారు. ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ర్యాంకులు సాధించడంలో ఉపాధ్యాయుల సహకారం మరువలేనిదన్నారు. ఎంపీటీసీ సోమిశెట్టి వాసవీదేవి, ఎంఈఓలు బి.శివన్నారాయణ, ఆవుల శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి, శ్రీనివాసరావు, కె.శివాజీ, పేరెంట్స్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకే జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమమని సర్పంచ్ దమ్ము వెంకటయ్య అన్నారు. మండలంలోని ఏరువారిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలకు ఎంపికైన విద్యార్థులకు మేడం విష్ణువర్ధన్‌రెడ్డి, బిజ్జం అశ్విని, కాసుల యశస్వినిలకు ప్రశంసాపత్రాలు, మెడల్స్‌ను సోమవారం అందచేశారు. ప్రధానోపాధ్యాయురాలు ఎస్‌కే ముంతాజ్, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ బిజ్జం వెంకారెడ్డి, విశ్రాంత ఎంఈఓ నాగిరెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ జమానాలో పచ్చచొక్కాలకే పథకాలు



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న వరికూటి అశోక్‌బాబు

● వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి అశోక్‌బాబు

జరుగుమల్లి(సింగరాయకొండ): ప్రతి పేదవానికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నానని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్ బాబు పేర్కొన్నారు. జరుగుమల్లి మండలం పాలేటిపాడు పంచాయతీలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వరికూటి పాల్గొన్నారు. వరికూటి మాట్లాడుతూ.. సంక్షేమ లబ్ధిని వివరిస్తూ, సమస్యలు పరిష్కరిస్తుంటే ప్రజలు నిలదీస్తున్నారని టీడీపీ మూకలు అసత్య ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు అర్హులను కాదని పచ్చచొక్కాలకే పథకాలను పంచారని విమర్శించారు. చంద్రబాబు ఎన్ని కల్లబొల్లి మాటలు చెప్పినా ప్రజలు విశ్వసించరన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, ఎంపీటీసీ కాకర్లమూడి శాంతమ్మ, మండల జేసీఎస్ అధ్యక్షుడు టి.రామచంద్రరావు, కసపర్తి శేషారెడ్డి, పాటిబండ్ల వెంకట్రావు, దగ్గుమాటి శ్రీను, లక్కాకుల పెరుమాళ్, కోనూరి సతీష్, బ్రహ్మయ్య, కసుకుర్తి బద్రి, పాకల ఎంపీటీసీలు ఏపూరి శ్రీనివాసులు, కొండూరి అంకయ్య, మన్నం వెంకయ్య, గ్రామ సచివాలయ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జేసీబీ, టిప్పర్ సీజ్



గ్రావెల్ తవ్విన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు

సింగరాయకొండ: మండలంలోని శానంపూడిలో అక్రమంగా గ్రావెల్ తవ్వుతుండగా సోమవారం తెల్లవారుజామున విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, మైనింగ్ అధికారులు సంయుక్తంగా దాడి చేసి జేసీబీ, టిప్పర్‌ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా విజిలెన్స్ సీఐ బీవీవీ సుబ్బారావు మాట్లాడుతూ.. శానంపూడికి చెందిన వల్లభనేని ఫణికుమార్ అక్రమంగా గ్రావెల్ తవ్వుతున్నారన్న సమాచారంతో దాడి చేశామని, వాహనాలను స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు. ఎంత మోతాదులో గ్రావెల్ తరలించారో అంచనా వేసి జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. దాడిలో మైనింగ్ అధికారులు ఏజీ సుధాకర్, టెక్నికల్ అధికారి తిరుపతిరావు, స్థానిక వీఆర్‌ఓ, సర్వేయర్ పాల్గొన్నారు.

లక్ష్యంతో విద్యనభ్యసించాలి



విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి అందజేస్తున్న హెచ్‌ఎం, గ్రామస్తులు

పొన్నలూరు: ప్రతి విద్యార్థి లక్ష్యంతో కూడిన విద్యను అభ్యసించాలని ప్రధానోపాధ్యాయుడు ఎస్ శివరామకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని ముండ్లమూరివారిపాలెం జెడ్పీ పాఠశాల్లో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన ఒంగోలు అద్విత్‌కు రూ.3 వేలు, ముతకని అఖిలకు రూ.2 వేలు, బత్తిన అలేఖ్య, కోలా మహాలక్ష్మికి రూ.1000 చొప్పున ప్రోత్సాహక నగదు, మెడల్, ప్రశంస పత్రాన్ని సోమవారం అందజేశారు. కార్యక్రమంలో వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చెక్కా వెంకటకేశవరావు, సర్పంచ్ డి.లక్ష్మీకాంతం, ఎస్ఎంసీ చైర్మన్ జి.కేశవరావు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మట్టి పరీక్షలతో మేలు



మట్టి పరీక్షలను పరిశీలిస్తున్న ఏఓ స్వర్ణలత

టంగుటూరు: రైతుల తమ పొలాల్లో మట్టి పరీక్షలు చేయించుకుని, వాటిలో ఏ పంటకు అనుకూలమైన నేలలో తెలుసుకోవాలని వ్యవసాయాధికారి స్వర్ణ సూచించారు. టంగుటూరులో మట్టి నమూనాలు సేకరించే విధానాన్ని సోమవారం తమ సిబ్బందికి సూచనలు చేశారు. ఏఓ మాట్లాడుతూ.. మండలంలో అన్ని గ్రామాల్లో 230 మట్టి నమూనాలు సేకరించాలన్నారు. మట్టి పరీక్షలకు రైతులు పొలం సర్వే నంబర్, విస్తీర్ణం, ఫోన్ నంబర్, ఆధార్ నంబరు అందించాలన్నారు. జనుము, జీలుగ, పిల్లి పెసర విత్తనాలు 50 శాతం రాయితీపై అందిస్తున్నట్లు తెలిపారు. కౌలుకు రైతులు వీఆర్వోను సంప్రదించి సాగు ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలని సూచించారు.

ఎంఈఓ-2గా రామిరెడ్డి బాధ్యతల స్వీకరణ

వెలిగండ్ల: మండల విద్యాశాఖాధికారి-2గా దేవిరెడ్డి రామిరెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. తొలుత మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ టి.సుకుమార్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం, మండలంలోని పాఠశాల పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎంఈఓ దాసుప్రసాద్, వైఎస్సార్ టీఎస్ జిల్లా అసోసియేటెడ్ అధ్యక్షుడు గజ్జల తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయ సంఘ నాయకులు సర్ను వెంకటేశ్వర్లు, సంజీవి, ఎస్ రోశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లింగసముద్రం: లింగసముద్రం ఎంఈఓగా ఎంవీ శివకుమార్ సోమవారం ఎమ్మార్సీలో బాధ్యతలు స్వీకరించారు. ప్రకాశం జిల్లా నాగులుపప్పలపాడు మండలం కనుపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేస్తున్న శివకుమార్‌ను ఇక్కడ ఎంఈఓగా నియమించడంతో బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎంఈఓను ఉపాధ్యాయులు, సీఆర్పీలు అభినందించారు.

పాఠశాలకు ప్రింటర్ బహూకరణ

పొన్నలూరు: స్థానిక జెడ్పీ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు బి.వెంకట్రావు పేర్కొన్నారు. పొన్నలూరు జెడ్పీ పాఠశాల్లో 2004-2005 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు రూ.22 వేల విలువైన ప్రింటర్‌ను సోమవారం బహూకరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎం.కిషోర్, ఎస్.రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



బ్రాహ్మణ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నేతలు

కనిగిరి రూరల్: బ్రాహ్మణ మహాసభ ఆధ్వర్యంలో పదోన్నతి పొందిన టీచర్లకు, 98 డీఎస్సీలో ఉద్యోగాలు పొందిన వారిని స్థానిక హనుమాన్ భజన సంఘం గుడి ఆవరణలో సోమవారం ఘనంగా సన్మానించారు. బ్రాహ్మణ మహాసభ మాజీ కార్యదర్శి రామచంద్రుని మాల్యాద్రి, ధూళిపాళ్ల మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏపీ ఎన్జీఓ సంఘ నాయకులు సింగంపల్లి రాం ప్రసాద్, బ్రహ్మణ యూత్ రాష్ట్ర నాయకులు సాయి మనోజ్, మహాసభ మాజీ అధ్యక్షుడు ధూళి పాళ్ల వీర భద్రరావు, రావినూతల రమేష్, చలపతి తదితరులు పాల్గొన్నారు.

కాన్వెంట్‌లకు దీటుగా అంగన్‌వాడీ కేంద్రాలు

పామూరు: కాన్వెంట్లకు దీటుగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీప్రైమరీ విద్యాబోధన చేస్తున్నట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎంవీఎస్ పార్వతి, సర్పంచ్ దేవనబోయిన సుబ్బయ్య అన్నారు. వగ్గంపల్లె సెక్టార్ పరిధిలో సోమవారం జనభాగిదారీ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ విద్యపూర్తిచేసుకున్న చిన్నారులను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త, ఏఎన్ఎం, ఆశా, చిన్నపిల్లల తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ద్వారా సమస్యలు గుర్తించాలి



కనిగిరిలో మాట్లాడుతున్న ఎంపీపీ దంతులూరి ప్రకాశం



వెలిగండ్లలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సుకుమార్

వెలిగండ్ల: ఈ నెల 23 నుంచి అమలు చేయనున్న జగనన్న సురక్ష ద్వారా ప్రజల సమస్యలు గుర్తించాలని ఎంపీడీఓ టి.సుకుమార్ కోరారు. సోమవారం జగనన్న సురక్షపై పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. సచివాలయాల ద్వారా 9 రకాల సర్టిఫికెట్లు, నవరత్నాల్లో భాగంగా వెల్ఫేర్ స్కీంలలో టెక్నికల్‌గా ఆగిపోయిన సమస్యలను సత్వరమే గుర్తించాలన్నారు. అందుకోసం 6 టీంలను ఏర్పాటు చేశామన్నారు. జూలై 1 నుంచి 19వ తేదీ వరకు సచివాలయాల పరిధిలో వలంటీర్లతో జగనన్న సురక్ష పథకం ప్రోగ్రామ్ గురించి దండోరా వేయించాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యల వివరాలను మండల టీంలకు అందజేయాలన్నారు.

కనిగిరి రూరల్: ప్రభుత్వ పథకాలు, సేవలను ప్రజలకు మరింత చేరువగా అందించేందుకు అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. స్థానిక మండలి పరిషత్ కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై సోమవారం సచివాలయ ఉద్యోగులు, మండల స్థాయి అధికారులతో సమీక్షా నిర్వహించారు. సందర్భంగా ఎంపీపీ ప్రకాశం మాట్లాడుతూ 9 రకాల ధృవీకరణ పత్రాలు, నవరత్నాల్లో పథకాలు, 6 స్టెప్ వాలిడేషన్లోని సమస్యలు పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పథకం అమలులో సచివాలయ ఉద్యోగులు బాధ్యతా యుతంగా వ్యవహరించాలన్నారు. ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు, రహమత్ బాషా, ఏఓ ఫ్రాన్సిస్ బాబు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పీసీపల్లి: ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరింత చేరవ చేయాలనే ఉద్దేశంతో ఈ నెల 23 నుంచి జగనన్న సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ప్రత్యేక పాత్ర పోషించనున్నట్లు పేర్కొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంపై చైర్మన్ అసహనం



రోడ్డులో గుంతలను పరిశీలిస్తున్న చైర్మన్

కనిగిరి రూరల్: హైవే అధికారుల నిర్లక్ష్యంపై మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం కార్యక్రమంలో భాగంగా వాహనదారుల విన్నపం మేరకు సోమవారం చైర్మన్ గఫార్, స్థానిక కౌన్సిలర్ తమ్మినేని సుజాత కనిగిరి- పామూరు జాతీయ రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా వాహన చోదకులు రోడ్డు గోతలు మయంగా మారడం వల్ల కల్గుతున్న ఇబ్బందులను, ప్రమాదాలను చైర్మన్‌కు విన్నవించారు. దీంతో చైర్మన్ గఫార్ మాట్లాడుతూ వారం రోజుల వ్యవధిలో జాతీయ రహదారి (హెరిటేజ్ సమీపంలో) ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు సమస్యపై హైవే అధికారుల వహిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై తీవ్రంగా మండిపడ్డారు. ప్రాణాలు కోల్పోతున్న హైవే అధికారుల్లో కనీసం చలనం కల్గడం లేదని, అసలు రోడ్డు మరమ్మతుల గూర్చి పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఈ సారి ఎవరైనా జాతీయ రహదారిపై ప్రాణాలు కోల్పోతే నేరుగా నేరుగా హైవే అథారిటీ వారిపైనే ఇన్సూరెన్సు కోసం క్లెయిమ్ చేస్తామని చైర్మన్ చెప్పారు. కౌన్సిలర్ తమ్మినేని సుజాత శ్రీ రాంరెడ్డి, స్థానిక నాయకులు అచ్చాల శ్రీను, సుబ్బారెడ్డి, భూమిరెడ్డి రమణారెడ్డి, ఉమా శంకర్‌రెడ్డి, మని ప్రసాద్‌రెడ్డి, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజలకు అందించాలి

● డీఆర్డీఏ పీడీ బాబురావు



మాట్లాడుతున్న డీఆర్డీఏ పీడీ బాబూరావు

టంగుటూరు: ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, లబ్ధిదారులకు అందించడం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని డీఆర్డీఏ పీడీ బాబురావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో టంగుటూరు, జరుగుమల్లి, సింగరాయకొండ మండలాల వీవోఏలు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. పుస్తక నిర్వహణ, గ్రేడింగ్ వివో మీటింగ్, జగనన్న తోడు, వైఎస్సార్ బీమా, సీఐఎఫ్ రుణాలు రికవరీ, జగనన్న పాలవెల్లువ పథకంపై సమీక్ష నిర్వహించారు. పనితీరు సరిగా లేని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీపీఎంలు నరసింహారావు, సుబ్బారావు, ప్రసాద్, శ్రీను, ఆదిశేషు, ఏపీఎంలు హనుమంతురావు, భాగ్యలక్ష్మి, మూడు మండలాల సీసీలు పాల్గొన్నారు.

సూదనగుంట రంగమ్మకు ఘన నివాళి



రంగమ్మ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న అశోక్‌బాబు

టంగుటూరు: వైఎస్సార్ సీపీ టంగుటూరు మండల అధ్యక్షుడు సూదనగుంట శ్రీహరిరావు, నారాయణరావు మాతృమూర్తి సూదనగుంట రంగమ్మ సోమవారం జమ్ములపాలెం గ్రామంలోని నివాసంలో మృతి చెందారు. ఆమె భౌతికకాయాన్ని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య సందర్శించి, ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు జూపూడి ప్రభాకరరావు పరామర్శించారు. ఎం.నిడమానూరు గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు వాకా బాలకృష్ణారెడ్డి పెదనాన్న, పార్టీ నాయకులు వాకా వీరరాఘవరెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించారు.

పొగాకు గరిష్ట ధర రూ.రూ.245



టంగుటూరులో వేలంలో పాల్గొన్న వ్యాపారులు

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రానికి ఎస్ఎస్ కండ్రిక, పెట్లూరు, వర్ధినేనిపాలెం, జగ్గరాజుపాలెం గ్రామాల రైతులు 973 పొగాకు బేళ్లు తీసుకురాగా 898 కొనుగోలయ్యాయి. పొగాకు అత్యధిక ధర రూ.245, అత్యల్ప ధర రూ.150, సరాసరి ధర రూ.202 పలికిందని వేలం నిర్వహణాధికారి ఎస్.రామారావు తెలిపారు.

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రానికి సోమవారం తూర్పునాయుడుపాలెం, కమ్మవారిపాలెం గ్రామాల రైతులు 1049 బేళ్లు తీసుకురాగా 1030 కొనుగోలయ్యాయి. గరిష్ట ధర రూ.245, కనిష్ట ధర రూ.163, సరాసరి ధర రూ.239.43 పలికింది. వేలంలో మొత్తం 31 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.